# గ్రామాలపై.. దృష్టి పెట్టండి

**- గ్రామంలో పారిశుద్ధ్యం నిర్వహించలేదని అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం**



**గడివేముల, డిశంబర్06, ప్రభాతవార్త;** మండలంలోని తిరుపాడు గ్రామంలో శుక్రవారంనాడు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ పాల్గొన్నారు. గ్రామంలోని పారిశుద్ధ్యం నిర్వహించలేదని ఈఓఆర్డీపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో అధికారులు దృష్టి పెట్టి పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. గ్రామ ప్రజలకు సీజన్ వ్యాధులు రాకుండా చూడాలన్నారు. అనంతరం జరిగే రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి సమస్యలను కనుక్కొని దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులో వచ్చే అర్జీల సమస్యలను పరిష్కరించి భూ సమస్య లేని గ్రామాలే రెవెన్యూ సదస్సు లక్ష్యమన్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు గత పది సంవత్సరాల నుంచి పొలం సాగు చేసుకుంటున్నామని, మాకు పట్టా ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు. ఈ విషయాన్ని స్పందించిన జిల్లా కలెక్టర్ వాగు పోరంబోకు పొలాన్ని పట్టా ఇవ్వరు అని, ఉన్నత కాలం సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో వీధిలైట్ల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓకు సూచించారు. అర్హులైన వారికి పింఛన్లను అందించాలన్నారు. గ్రామానికి చెందిన యువకులు తిరుపాడు గ్రామంలో బస్సు స్టేజిని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. బస్ స్టేజీ లేకపోవడంతో రూ.15 అయ్యే ఖర్చును రూ.30 వసూలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని ఆర్టీసీ వారితో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామని తిరుపాడు గ్రామప్రజలకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి అధికారి ఉమామహేశ్వ రమ్మ, మండలస్థాయి అధికారి సుభాష్‌చంద్రబోస్, తహసీల్దార్ వెంకటరమణ, ఎంఎడీఓ వాసుదేవగుప్త, సీనియర్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


# కర్నూలు | నంద్యాల వార్త

7 డిసెంబర్ , 2024 | శనివారం | పేజీలు 4


# మైనర్ బాలికపై.. అత్యాచారయత్నం..!

**- పరస్పర ఫిర్యాదులతో ఇరువర్గాలపై కేసునమోదు**

**- చెల్లెలచెలిమిలలో ఉద్రిక్తత.. పోలీస్ బందోబస్తు..**

**మండల పరిధిలోని చెల్లెల చెలిమిల గ్రామంలో ఓ మైనర్ బాలికపై ఓ యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. నిందితుని ఇంటికి బాధిత కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఇంటికి నిప్పు పెట్టారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. భారీగా పోలీసులు మోహరింపుతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు,బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.**

**దేవనకొండ,డిసెంబరు 6,ప్రభాతవార్త** చెల్లెల చెలిమిల గ్రామంలో బిసి వర్గానికి చెందిన మైనర్ బాలిక పాల ప్యాకెట్ కోసం దుకాణానికి వచ్చింది. అక్కడనే ఉన్న ఎస్‌సి సామాజికానికి చెందిన ఓ యువకుడు చెయ్యి పట్టుకోవడంతో కేకలు వేసింది. గ్రామస్తులు ఆ యువకుడిని పట్టుకుని దేహ శుద్ధి చేశారు. ఒక్కసారిగా గ్రామస్తులు నింధితుని ఇంటికి నిప్పు పెట్టారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సిఐ వంశీనాథ్,పోలీస్ సిబ్బందితో గ్రామానికి వెళ్లి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. శుక్రవారం డిఎస్పీ వెంకటరామయ్య గ్రామాన్ని సందర్శించి సంఘటన వివరాలు తెలుసుకుని రెండు వర్గాలు, కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బోట్లకు అనుమతులు.. ఉన్నాయా..!?

- అంకాలమ్మ కోటకు.. తెలంగాణ బోట్లకు అనుమతులు ఉన్నాయా...?
- కృష్ణానది తీరంలో రెండు రాష్ట్రాల సరిహద్దులో ఏమి జరుగుతుంది
- నిబంధనలను ఉల్లంఘన చేస్తే బోట్లను సీజ్ చేయక తప్పదు
- కోటలో అంకాలమ్మ దేవి మొక్కులు చెల్లించేందుకు భక్తులకు అనుమతులు తప్పని సరి..
- అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా వస్తే బోట్లు సీజ్ చేస్తాం ఆత్మకూరు రేంజర్ పట్టాబి

**ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో నల్లమల అటవీ ప్రాంతంలోని కృష్ణానది తీరంలో అంకాలమ్మ కోటకు వెళ్లేందుకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన భక్తాదులు అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం రోజులో ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ అధికారుల అనుమతులు లేకుండానే కోటకు వెళ్ళి భక్తులు అంకాలమ్మదేవికి మొక్కులు చెల్లించుకుంటున్నట్లు సమాచారం. కోటలో అటవీశాఖ అధికారులు అనుమతులు లేకుండా వెళ్లితే కేసులు తప్పవని ఘాట్‌గా హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం కృష్ణానది తీరంలో నల్లమల అటవీ ప్రాంతంలోని పెద్దపులుల అభయారణ్యం ఉండడంతో అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని నిషేదిత ప్రాంతంగా గుర్తించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు అటవీశాఖ అధికారుల అమనుతి లేకపోయిన బోట్ల ద్వారా భక్తులను చేరవేస్తున్నట్లు మరో సమాచారం. అటవీహక్కుల చట్టాలను ఉల్లంఘన చేసి బోట్లను నిషేదితమైన ప్రాంతంలో కృష్ణనది తీరంలో అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా వెళ్లితే ఆ బోట్లను సీజ్ చేయక తప్పదని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.**





**ఆత్మకూరు, డిసెంబర్06, ప్రభాతవార్త:** అంకాలమ్మ కోటలో ఆ ప్రదేశాన్ని అంతా ఆత్మకూరు వన్యప్రాని అటవీశాఖ విభాగంలో ఉండడంతో తెలంగాణ రాష్ట్రానికి చెందిన భక్తులను ఇటూవైపు రావద్దని ఎన్ని సార్లు హెచ్చరించిన పట్టించుకోక పోవడంతో వారంలో రెండు రోజులు కోటకు వస్తున్న తెలంగాణ బోట్లపై ఆత్మకూరు అటవీశాఖ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచి న్నట్లు సమాచారం. కోటలో అంకాలమ్మ దేవికి ప్రత్యేక పూజల పేరుతో భక్తుల ముసుగులో కొందరు గుప్తనిధుల వేటగాళ్ల ప్రవేశించే అవకాశాలు మెండుగా ఉన్నట్లు సమాచారం. నిషేదితమైన అటవీ ప్రాంతంలో అటవీశాఖ అధికారుల నిబందనలను ఉల్లంఘన చేస్తూ కృష్ణనది తీరంలో బోట్లను నడుపుతే కేసులు నమోదు చేయక తప్పదంటున్న ఆత్మకూరు అటవీశాఖ అధికారులు.

**ఈ విషయంపై ఆత్మకూరు రేంజర్ పట్టాభిని ప్రభాతవార్త వివరణ కోరగా...**

రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులోని నంద్యాల జిల్లా ఆత్మకూరు వన్యప్రాని పెద్దపులుల అభయారణ్యం పరిధిలో అంకాలమ్మకోటలోకి అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొన్ని బోట్లు అటు పక్క తిరుగుతున్న విషయంపై నిఘా ఉంచడం జరిగిందన్నారు. కోటలోకి వెళ్లే భక్తాదులు తప్పని సరిగ్గా ఆత్మకూరు వన్యప్రాని డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ ఆదేశాలు ఉండాలని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల భక్తులకు తెలిపారు. నిషేదితమైన ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తులు కృష్ణనది తీరంలో బోట్లు నడిపి భక్తులను తరలిస్తే ఆ బోటులు సీజ్ చేసే విదంగా చర్యలు తీసు కుంటామని ఆత్మకూరు రేంజ్ అధికారి పట్టాబి ప్రభాతవార్తకు వివరణ తెలియజేశారు.



# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న.. సినినటుడు నాగార్జున

**శ్రీశైలంప్రాజెకు, డిసెంబర్05, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను శుక్రవారంనాడు సినినటుడు అక్కినేని నాగార్జున,తనయుడు అక్కినేని నాగచైతన్య,కోడలు శోబితతో మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం రాజగోపురం వద్ద అధికారులు, అర్చకస్వాములు సంప్రదాయబద్దంగా సాదర స్వాగతం పలికారు.తదనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు. అనంతరం దేవస్థానం అధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.



# పేదలకు ఉపాధి కల్పించే దిశలో సాంకేతిక ఉత్పాదకత పెరగాలి

**: సమాజానికి ఉపయోగపడే రీతిలో సాంకేతిక ప్రాజెక్టుల రూపకల్పన**

**నంద్యాల, డిశంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి**



పేద ప్రజలకు ఉపాది కల్పించేలా సాంకేతికతో కూడిన ఆవిష్కరణలు రూపొందించాలని రాష్ట్ర న్యాయ ,ముస్లీమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి పరూక్ అన్నారు. శుక్రవారము నంద్యాల పట్టణంలోని ఈయస్ఐ ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ పాలిటెక్నిక్ పెస్ట్-2024 వేడుకల్లో రాష్ట్ర న్యాయ శాఖ మంత్రియన్‌యండి ఫరూక్, కలెక్టరు రాజకుమారి ముఖ్యఅథిదులుగా పాల్గొన్నారు. యస్‌వియు రీజనల్ జాయింట్ డైరెకర్టర్లు ఎ.నిర్మల్‌కుమారు ప్రియ,పాలిటెక్నిక్ ప్రినుప్స పాల్ శ్రీనివాసప్రసాదు మున్సుపల్ కమీషనయు నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగా రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి మాట్లాడుతూ విద్యార్థులల్లో అణగారిన ప్రతిభ వెలికి తీయడానాకి ఈటెక్ ఫెస్ట్‌లో 12 పాలిటెక్నిక్ కాలేజిల నుంచి 96 ప్రాజెక్టులపై 324 మంది విద్యార్థులు చర్చించుకోవడానాకి చక్కటి వేదిక అయిందన్నారు. పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణాలకు ఇతర మౌళిక వసతులకు వచ్చే బర్జెట్ ల్లో నిదులు మంజూరు చేసేందుకుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సమాజంలో వున్న వ్యక్తుల జీవరన ప్రమానాలు పెంపొందించే దిశలో సాంకేతిక ప్రాజెక్టుల అవిష్కరణు ఉండాలన్నారు. ఎంచుకున్న రంగంపై దృడ సంకల్పము ఉంటే ఏదైనా సాద్యపడుతుందని విద్యార్థులకు ఉద్బోదించారు. యుఎన్డిపి సుస్థిర అర్థిక అబివృద్ధి ప్రపంచ దేశాల అలోచరనలు మన దేశం భవిషత్తు అంచనాల వేపే విదముగా విద్యార్థుల అలోచను సరళి ఉండాలన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు మేదో శక్తిని తెలియ పరిచే విదముగాఉంటూ భావితరాలకు బాసటగా నిలిచే అవిష్కరణలు చేపట్టాలని కలెకరు తెలిపారు. యస్‌వియు రీజనల్ జాయింట్ డైరెక్టరు నిర్మల్‌కుమారుప్రియూ మాట్లాడుతూ ఈటెక్ ఫెస్టుద్వారా విద్యార్థులు పుస్తక జ్ఞానాన్ని నిజజీవితములో ఎలా వినయోగివచుకోవాలో తెలియ చేస్తుందన్నారు. అంతకు ముందకు విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనమలు మంత్రి కలెక్టరు తిలకించారు.

# గుంతలు లేని రోడ్లే లక్ష్యం..!

**: రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



**కర్నూలు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నంద్యాల చెక్ పోస్టు నుంచి గార్గేయపురం పోయే రహదారి అనేక ప్రమాదాలకు కారణమవుతుందన్నారు.. ముఖ్యంగా ఇక్కడ 100 అడుగుల రోడ్డు నిర్మించాలా.. లేదంటే 120 అడుగులకు నిర్మించాలా అనే విషయంలో నేషనల్ హైవే, కార్పొరేషన్ మధ్య ఒక సందిగ్ధత నెలకొందని, దీంతో చాలా కాలంగా ఆ రోడ్డు ఆగిపోయిందన్నారు. దీనికి పరిష్కారం కోసం నేడు తామంతా సమావేశమైనట్లు మంత్రి తెలిపారు. 100 అడుగులు వరకు రోడ్డును నేషనల్ హైవే తీసుకుని, మిగిలినది కార్పొరేషన్ కు అప్పగించాలని ఈ సమావేశంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణ పనులు, అక్కడ భవనాల నష్టపరిహారంకు ఎంత ఖర్చు అవుతుందనే దానిపై డీపీఆర్ తయారు చేయమని అధికారులను కోరడం జరిగిందని, దీనికి కార్పొరేషన్, నేషనల్ హైవే, ఆర్ బీ నుంచి ఎలా సహకారం అందించగలమో పరిశీలిస్తామన్నారు. ఈ నెల 15 న నోటిఫికేషన్ ఇచ్చి, ఆ తర్వాత 45 రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేసి.. అనంతరం ప్రభుత్వానికి నివేదికలు అందజేయాలని అధికారులకు సూచించామన్నారు. దీనిని సాధ్యమైనంత త్వరగా 120 అడుగులకు విస్తరించాలని వారిని కోరడం జరిగిందన్నారు.. అలాగే నంద్యాల చెక్పోస్ట్ లో రోడ్డుపై అడ్డంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను కూడా షిఫ్ట్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలోని కర్నూలు డివిజన్ లో 42 శాతం, ఆదోని డివిజన్ లో 72 శాతం రోడ్ల మరమ్మతులు చేశామని, మరింత వేగంగా పనులు పూర్తి చేస్తామన్నారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా మా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. గత పాలకులు చేసిన పాపాలే నేటి రోడ్ల రూపంలో ప్రజల పాలిట శాపంగా మారాయన్నారు. ప్రతీ ప్రభుత్వంలో 5 ఏళ్లకు ఒకసారి రోడ్లను రెన్యువల్ చేస్తారు.. అయితే గత ప్రభుత్వం లో రాష్ట్రంలోని 32 వేల కి.మీ రోడ్లను సకాలంలో రెన్యువల్ కూడా చేయలేదు.. దీంతో నేడు ఆ రోడ్లు గుంతలు మయంగా మారాయన్నారు. దీంతో నేడు రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు కూడా వెనక్కి పోయాయి.. టూరిజం కూడా పూర్తి దెబ్బతిందన్నారు. నేడు అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఫించన్లు రూ. 4 వేలకు పెంచాం.. దీపం 2 పథకంను అమలు చేశాం.. త్వరలోనే సంక్రాంతి నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించనున్నామన్నారు.. దశల వారీగా సూపర్ 6 పథకాలు అమలు చేస్తున్నామన్నారు.. నేడు రాష్ట్రంపై లక్షల కోట్ల అప్పుల భారం మోపి వెళ్లిపోతే, మేము ఆ భారం మోస్తూ, సంక్షేమం - అభివృద్ధిని రెండు కళ్లలా సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతున్నామన్నారు. ఈ రోజు రెవెన్యూ సదస్సులు చూస్తే, బాధితులు వందలాది మంది సమస్యల పరిష్కారానికి తరలివస్తున్నారంటే గతంలో వారి అరాచకాలు, భూకబ్జాలకు ఇది అద్దంపడుతుందన్నారు. నేడు ముఖ్యమంత్రిపై నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి పెట్టుబడులు పెట్టడానికి, అనేక మంది పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సేవలు ప్రశంసనీయం ఎస్పీ బిందుమాధవ్

**: పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా 62 వ హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం**



**కర్నూలు, డిసెంబర్ 6, ప్రభాత వార్త :** పోలీసు శాఖలో సిబ్బంది సంక్షేమమే ముఖ్యము అని అందరూ బాగా పని చేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ అన్నారు. కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో 62 వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. బెలూన్లు, కపోతాలను ఎగురవేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులతో సమానంగా హోంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణలో మంచి సేవలు అందిస్తున్నారన్నారు. ఎమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తామన్నారు. సమస్యలుంటే జిల్లా ఎస్పీకి నేరుగా కలిసి విన్నవించవచ్చన్నారు. హోంగార్డుల సమస్యల పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జిల్లా ఎస్పీ గా తన వంతుగా కృషి చేస్తామన్నారు. హోంగార్డ్ కమాండెంట్ సదరన్ రీజియన్ యం.మహేష్ కుమార్ మాట్లాడుతూ... హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. పోలీసు శాఖతో పాటు ఇతర శాఖలలో కూడా హోంగార్డులు మంచి విధులు నిర్వహిస్తున్నారన్నారు. వివిధ కేసులలో , బందోబస్తు విధులలో ప్రతిభ కనబరచిన 33 మంది హోంగార్డులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు హోంగార్డ్ కమాండెంట్ సదరన్ రీజియన్ యం.మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ , ఏఆర్ డిఎస్పీ భాస్కర రావు, హోంగార్డ్ డిఎస్పీ ప్రసాద్ , పోలీసు వేల్ఫేర్ డాక్టర్ శ్రీమతి స్రవంతి , స్పెషల్ బ్రాంచ్ సిఐ కేశవరెడ్డి, ఆర్ ఐ లు జావేద్, నారాయణ , సోమశేఖర్, ఆర్ ఎస్సైలు , పోలీస్, హోంగార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ పరిధిలో నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే లక్ష్యం

**-ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 6, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ పట్టణంలో ఎక్కడా కూడ నిరుద్యోగ యువతీ యువకులు ఉండకూడదనే ఉద్దేశంతో ఐటి అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి రాష్ట్రంలో ఉన్న అన్ని కంపెనీలతో మాట్లాడి ఆళ్లగడ్డ పట్టణంలో జాబ్‌మేళా ఏర్పాటు చేయడం జరిగిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. శుక్రవారం అనంత డిగ్రీ కళాశాలలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అదేశాల మేరకు జాబ్‌మేళా నిర్వహించారు. జాబ్‌మేళాకు మూడు కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈసంరద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు జాబ్ మేళాను ఉపయోగించుకొని ప్రయోజకులు అవ్వాలని, ఎన్నికల కంటే ముందు ఆళ్లగడ్డ తాలూకలో ఐదువేల ఉద్యోగాలు ఇప్పిస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఖచ్చితంగా ఉద్యోగాలు ఇప్పిస్తామని హామి ఇచ్చారు. ఆళ్లగడ్డలో ప్రతినెలా జాబ్‌మేళాతో పాటు త్వరంలో సొంతంగా విగ్ తయారయ్యే కంపెనీ ఆళ్లగడ్డలో నిర్మిస్తున్నామన్నారు. అలాగే త్వరలో సోలార్ కంపెనీనీ కూడ నిర్మిస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు వచ్చేలా చూసుకుంటామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అనంత రామసుబ్బారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సును వినియోగించుకోండి : ఎమ్మెల్యే

**ఆదోని,డిసెంబరు 6,ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని ప్రజలందరు కూడా రెవెన్యూ సదస్సును వియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శుక్రవారం విరుపాపురం గ్రామంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యాక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మీ భూములు కొలతల్లో తేడా వచ్చిన లేకపోతే మీ భూములు ఎవరైనా కబ్జా చేసినా,మీ భూముల్లో అడంగల్ కానీ ఆర్ఓఆర్ కానీ ఏ రికార్డుకు సంబంధించి నటువంటి తేడాలున్నా రెవెన్యూ సదస్సు ద్వారా మీరున్న దగ్గరికే అధికారులు వచ్చి మీ సమస్యలు నేరుగా మీ సమక్షంలో పరిష్కరించడానికే మీ గ్రామంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వంలో మీ రికార్డులను తారుమారు చేసి మిమ్మల్ని నానా ఇబ్బందులకు గురిచేశారని కానీ ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రెవెన్యూ సదస్సుల ద్వారా గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలని ప్రజలదగ్గరికి వెళ్లి సరిచేస్తున్నామని ఇలాంటి ప్రభుత్వాన్ని గతంలో మీరు చూశారా అని ఎమ్మెల్యే ప్రజలను అడిగారు. ఇక వైసిపి నాయకుల ఆటలు సాగవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జడ్‌పిటి,ఎంపిటిసి మెంబర్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్**

విరుపాపురంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల గ్రామసభ కార్యక్రమలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప,మండల నోడల్ అధికారి నాగరాజు,తహశీల్దార్ శివరాముడు, జడ్‌పిటిసి అరుణమ్మ, సర్పంచ్ ప్రహ్లాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు ఆపుదాం




**నందికొట్కూరు,డిసెంబర్ 6,ప్రభాతవార్త:**



బాల్య వివాహాలు ఆపుదాం-బాల్యాన్ని రక్షిద్దాం అని వక్తలు పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక సాయిరాం బీఇడి కళాశాలలో కిసోరి వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఎం.ఎస్.కేలకు, సచివాలయ ఎఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలకు, పొదుపు లక్ష్మి ఆర్పీలకు, వెల్‌ఫేర్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారికి ఎం.పి.డి.ఓ. సుబ్రమణ్యం శర్మ, డాక్టర్.గాయత్రి, పిఓఐసి శ్రీనువాస్ ఎం.ఇ.ఓ.శ్రీనువాసులు వారికి బాల్య వివాహాల వలన జరిగే అనర్థాలు, బాలికలకు న్యూట్రిషన్,11-18 ఏళ్ళ బాలికలకు చట్టాలపై అవగాహన,రక్షణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, అనురాధ, పావని, రేణుక తదితరులు పాల్గొన్నారు,

## నవభారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** నవభారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి పటిష్టమైన రాజ్యాంగం అవసరమని భావించి అనాటి నాయకులు నూతన భారత రాజ్యాంగాన్ని రచించేందుకు బిఆర్ అంబేద్కర్ చైర్మన్‌గా ఒక కమిటీ వేయడం జరిగిందన్నారు. సమాజంలో కుల వివక్షత విపరీతంగా ఉండేదని దళితులను, బడుగు బలహీనవర్గాలను ఎంతో చిన్నచూపు చూసే వారని అలాంటి వారికి వివక్షత నుండి విముక్తి కలగాలంటే కేవలం రాజ్యాంగం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని గ్రహించి అయా వర్గాల వారికి రిజర్వేషన్లు అవసరమని తన సూచనలలో తెలియచేసి వాటిని రాజ్యాంగంలో పొందుపరిచేందుకు కృషిచేసిన మహనీయుడని వారి రాజ్యాంగం నేటి సమాజానికి దిక్సూచిలా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగరాజు యాదవ్, ధరూర్ జేమ్స్, బొగ్గుల బజారప్ప, జె తిరుపాల్ బాబు, టి క్రిష్ణ, డి నాగేశులు, ఎం బాలవెంకటేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘన నీవాళీ

**శ్రీశైలం ప్రాజెక్టు, డిసెంబర్06, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతిని శుక్రవారంనాడు ఘనంగ నివాళీ అర్పించారు. సుండిపెంట స్టోర్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహాముకు ఎస్.సి వేల్ఫర్ అసోషేషియన్ ఆధ్యక్షులు జి.ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి వి.లక్ష్మయ్య, కోశాధికారి పిల్లి వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జోహార్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జోహార్ అంటూ నినాదాలు చేసారు. తదుపరి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు. నాయకులు డేవిడ్, అశీర్వాదం, రాజేంద్ర, పులిరాజు, అచ్చయ్య, మల్లికార్జున తదితరులు పాల్గోన్నారు.

## బీసీ ఇందిరారెడ్డి స్ఫూర్తితో గోశాలకు తౌడు అందజేత

**బనగానపల్లెరూరల్, డిసెంబర్6, ప్రభాతవార్త:** గత కొంత కాలంగా బనగానపల్లె పట్టణంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థ్రోబాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ప్రజల శ్రేయస్సు కొరకు నా బనగానపల్లె నా ఆరోగ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం అందరికి విదితమే. ఇందులో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని అలాగే ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటాలని అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అదే విధంగా పట్టణంలో గోవులు అనేకచోట్ల గుంపులు గుంపులుగా ఉంటూ ప్లాస్టిక్ వస్తువులను తింటుండడంతోపాటు ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని అలాగే పలుమార్లు హెచ్చరించినప్పటికి వాటి యజమానులు స్పందించకపోవడంతో వాటన్నింటిని సురక్షితంగా యాగంటి గోశాలకు తరలించారు. అలాగే వాటి సంరక్షణ కోసం పశుగ్రాసాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న బీసీ ఇందిరారెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని సాధుకొట్టం గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర్లు రూ.12వేలు విలువచేసే తౌడును ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో మండలంలోని యాగంటి బసవన్న గోశాల నిర్వాహకుడు బుర్రా వెంకటేశ్వర్లకు శుక్రవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాది నాగేంద్రారెడ్డి, యనకండ్ల ఖాదర్, మంగంపేట శ్రీనివాసులు, జోలాపురం తలారి తిరుమలయ్య, హరీష్, హర్ష, హరి తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరులో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**కోడుమూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోడుమూరులో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడకలు ఘనంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర అన్ని రాజకీయ పార్టీలు, దళిత సంఘాల ప్రతినిధులు వేర్వేరుగా వచ్చి అంబేద్కర్ విగ్రహంకు పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వారంతా భారత రాజ్యాంగ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన సంస్కరణల గూర్చి స్మరించుకున్నారు. అనంతరం అంబేద్కర్ అమర్‌రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, తెలుగుదేశం, వైకాపా పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీవెంకటేశ్వర మందుల దుకాణం తనిఖీ

**కోడుమూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** స్థానిక శ్రీలక్ష్మీవెంకటేశ్వర సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుఖాణంను శుక్రవారం కోడుమూరు వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో నాలుగు రకాల రసాయనిక పురుగుమందులను నాణ్యత ప్రమాణాల కొరకు గూడూరులోని అమరావతి టెస్టింగ్ ల్యాబ్‌కు పంపినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన పురుగు మందులను వినియోగించుకోవాలని సూచించారు. మండలంలో ఆయా గ్రామాలల్లో సాగు చేసిన శనగ, జొన్నలకు ఇన్సూరెన్సు కొరకు ప్రిమియంను కట్టుకోవాలని, వీటికి ఈ నెల 15వ తేదితో గడువు ముగుస్తుందని పేర్కొన్నారు.

## గూడూరులో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**గూడూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** గూడూరులో శుక్రవారం భారత రాజ్యాంగ సృష్టి కర్త బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర గూడూరు వైకాపా, తెలుగుదేశం పార్టీలతో పాటు దళిత సంఘాలు ప్రతినిధులంతా వేర్వేరుగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గూడూరు నగర పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వరు , వైస్ చైర్మన్లు అస్లాం, రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్నలు అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు, నగర పంచాయతీ కార్పోరేటర్లు అంబేద్కర్ అమర్‌రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా శ్రేణులు ఆదిమూలపు సతీష్, కౌన్సిలర్లు ఖలీల్ భాష, కిశోర్, మద్దిలేటి, పత్తిరంగడు, దండు శ్రీను, వల్లి హబీబ్ భాషా, కొండగిరి గిడ్డయ్య, సుధాకర్ పాముల శివ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సృజన, రేమట వెంకటేశ్వర్లు, బుడంగి డాక్టర్ మన్నన్ పాలు, పుట్టపాశం రామాంజినేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరు గ్రామంలో రోడ్డుకు మోక్షం

**– మంత్రి దృష్టికి గ్రామస్తులు రోడ్డు సమస్యను తీసుకువెళ్లడంతో ప్రారంభమైన రోడ్డు పనులు**

**– మంత్రి స్పందించిన తీరు పై సంతోషం వ్యక్తం చేసిన ఆలమూరు ప్రజలు**

**బనగానపల్లెరూరల్, డిసెంబర్6, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రంలోని పాణ్యం నియోజకవర్గం పరిధిలో గల ఆలమూరు గ్రామంలో జరుగుతున్న రోడ్ల పనులను శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు గ్రామంలోని స్థానికంగా ఉన్న మలుపులో గుంతలు పడడంతో వర్షం వచ్చిన సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఇటీవల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఈ మార్గాన నంద్యాలకు వెలుతున్న క్రమంలో ఆలమూరు గ్రామ ప్రజలు వారి సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య పై తక్షణమే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఆలమూరు గ్రామంలో రోడ్డు పనులను ఇప్పటికే ప్రారంభించి పనులు చేస్తున్నారు. తాజాగా మంత్రి నంద్యాలకు వెలుతున్న క్రమంలో ఆలమూరు రోడ్డు పనులను పరిశీలించి మరమ్మతు పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో తమ గ్రామంలోని రోడ్డు సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చిన వెను వెంటనే ఆయన స్పందించిన విధానం, చూపిన చొరవతో త్వరితగతిన పనులు జరుగుతున్న తీరు పై స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## విద్యుత్ మోటర్ల కేబుల్ వైర్ల చోరీ

**కొలిమిగుండ్ల, డిసెంబర్6, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయునిపేట గ్రామంలో రైతులకు సంబంధించిన విద్యుత్ మోటర్ల కేబుల్ వైర్లు గత రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీ చేసినట్లు రైతులు శుక్రవారం తెలిపారు. తిమ్మనాయునిపేట గ్రామానికి చెందిన గురు నాగయ్య, నడిపి గూడువలితోపాటు మరో 13 మంది రైతులకు చెందిన పొలంలో ఉన్న విద్యుత్ మోటర్ల వైర్లు మోటర్ వద్ద నుండి స్టార్టర్ బాక్స్ వరకు ఉన్న వైర్లను ఎత్తికెళ్లినట్లు బాధితులు తెలిపారు.

## ప్యాలకుర్తిలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం

**కోడుమూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సులను ఇక్కడ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సుల్లో డిప్యూటీ కలెక్టర్ బి.కె వెంకటేశ్వర్లు, కోడుమూరు వ్యవసాయ శాఖ ఎడిఏ సాలురెడ్డి, కోడుమూరు తాహశీల్దార్ వెంకటేష్ నాయక్‌లు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సదస్సులో గ్రామానికి చెందిన 37 మంది రైతులు వారి సమస్యల గూర్చి అధికారులకు విన్నవించారు. ఈ సమస్యలపై స్పందించిన అధికారులు రైతులిచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం కల్యాణ కట్టను పరిశీలించిన నూతన ఈఓ

**శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్06, ప్రభాతవార్త**



శ్రీశైలదేవస్థానంలో నిర్వహిస్తున్న కల్యాణకట్టను శుక్రవారంనాడు శ్రీశైలదేవస్థానం నూతన కార్యనిర్వహణాదికారి యం.శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు..కౌంటర్లలో విక్రయించబడిన టికెట్లతో నగదు సరిపోల్చి చూసారు. తదుపరి సిబ్బందితో మాట్లాడారు. భక్తులతో సిబ్బంది మర్యాదగా మెలగాలని, సమయపాలన ఖచ్చితంగా పాటించలని, సంప్రదాయ దుస్తులు ధరించాలని, భక్తులు అధిక సమయం వేచిఉండకుండా చూడాలని, కల్యాణకట్ట ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, కల్యాణ కట్టలో విద్యుత్ దీపాలు, ప్యాన్లు, సజావుగా ఉండాలని సిబ్బందికి సూచించారు. తదుపరి భక్తులతో ముఖాముఖిగా సంభాషించారు. దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలపై అడిగితెలుసుకున్నారు.

## అనారోగ్యంతో టిడిపి నాయకుడు మృతి

**తుగ్గలి, డిసెంబరు 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఎలమంచి శ్రీరాములు తీవ్ర అనారోగ్యంతో కర్నూలులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కోలుకోలేక శుక్రవారం మృతిచెందారు. మృతుడు పత్తికొండ వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. గ్రామంలో పార్టీ అభివృద్ధి కోసం చివరి వరకు పాటుపడాలని అన్నారు. టిడిపి పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందన్నారు. మృతుని కుటుంబానికి టిడిపి పార్టీ అన్నివిధాల అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఆయన మృతదేహానికి టిడిపి పార్టీ కార్యనిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర నాయకుడు వెంకటరాముడు, మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి, ఆ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్, ఎస్‌టి సెల్ జిల్లా నాయకుడు రామునాయక్‌లతో పాటు మరింతమంది తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయి

**– ఎంపిటిసి బంగారు పటేల్, తెదేపా నాయకులు శివ, మండల కన్వినర్ అశోక్ యాదవ్**

**ఆలూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త**



క్రీడలు శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఎంపిటిసి బంగారు పటేల్ యాదవ్, తెదేపా నాయకులు బెంగుళూరు శివ, మండల కన్వినర్ అశోక్ యాదవ్, శీనప్ప, అంజినయ్య, యువరాజ్, జలందర్, గాదిలింగలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్బంగా టిడిపి నాయకులు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో నైపుణ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని కావున గెలిచిన వారు పొంగిపోకుండ, ఓడిన వారు కుంగిపోకుండ ముందుకెళ్లాలన్నారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు విశ్వతేజ, షేక్షావలి, సంతోష్, ఈరన్న, క్రీడాకారులు, కబడ్డీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును కార్యకర్తలు ప్రతిఒక్కరితో చేయించాలి..

**– ఆలూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉంటాం..**

**హొళగుంద, డిసెంబరు 6, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును కార్యకర్తలు ప్రతిఒక్కరితో చేయించాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంతం శివప్రసాద్, రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంతం జ్యోతిలు అన్నారు. స్థానిక శేషగిరి కాంప్లెక్స్ నందు కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును చేయించాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలందరు ఒకటై ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. హొళగుంద అంటేనే ఎన్‌టిఆర్‌ను గెలిపించిన మండలం అన్నారు. అందరు వర్గ విభేదాలు వీడి తెలుగుదేశం పార్టీ బలపేతానికి కృషి చేసి, గ్రామాలను అభివృద్ది చేసుకోవాలన్నారు. ఈ సభ్యత్వ కార్యక్రమంలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం వైకుంతం శివప్రసాద్, జ్యోతి దంపతులను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వినర్ డాక్టర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు ఈడిగ గోవిందుగౌడ్, మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శేషగిరి, తోక వెంకటేష్, విష్ణువర్ధన్‌రెడ్డి, అయ్యప్ప, వలి, దిడ్డి తిక్కస్వామి, ఖాదర్‌భాషా, సర్దార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి

**పెద్దకడుబూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాల అభివృద్దిలో మరియు పిల్లల చదువుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని టిడిపి యువనాయకులు బోయ మురళీకృష్ణ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ అరువ రామాంజినిలు అన్నారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శనివారం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే మీటింగ్ జరుగుతుందని ఈ సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. మరీ ముఖ్యంగా పాఠశాల అభివృద్ధి, పిల్లల చదువుల విషయంలో అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. బడికి పంపే పిల్లల తల్లిదండ్రులు తరచుగా పాఠశాలలకు వచ్చి విద్యార్థుల చదువులపై ఉపాధ్యాయులతో చర్చించాలన్నారు. విద్యార్థుల చదువులు, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలు తదితర విషయాలపై మాట్లాడేందుకు మెగా పేరెంట్స్ సమావేశంలో చర్చించడం జరుగుతుందని తప్పనిసరిగా ఈ సమావేశానికి పిల్లల తల్లిదండ్రులు వందశాతం హాజరు కావాలని వారు కోరారు.

## హొళగుందలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

**హొళగుంద, డిసెంబరు 6, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక సిద్ధార్థ ఇం.మీ స్కూల్‌లో కరస్పాండెంట్ చిదానంద ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చూపిన అంకితభావం యావత్ భారతదేశానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ప్రతిఒక్కరు ఆయన ఆశయాలను గుర్తుచేసుకుంటూ వాటి కార్యరూపంలో పెట్టడానికి కృషిచేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాల సంస్కరణకు అజన్మంతం పాటుపడిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరికి ఆదర్శప్రాయుడన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ తరతరాలకు గుర్తుండిపోయేలా సేవలను దేశానికి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**పెద్దకడుబూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రమైన పెద్దకడుబూరులో సచివాలయం-2 నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు యువరాజ్, సతీష్, గ్రామపెద్దలు మాట్లాడుతూ ప్రపంచానికి ఆదర్శవంతమైన నాయకుడుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరుప్రఖ్యాతలు తెచ్చుకున్నారని వారు కొనియాడారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు భారతదేశ పాలన కొనసాగుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతా వాది అంబేద్కర్ అని ఆయన ఆలోచన విధానాన్ని ప్రతి గ్రామంలో ఉన్న ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**నంద్యాల , 06 డిసెంబరు, ప్రభాతవార్త:** డా.బీఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా విద్యార్థి, యువజన, న్యాయవాదులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం-మన భవిష్యత్తును కాపాడుకుందాం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి (డీఐఈఓ) సునీత, ప్రొఫెసర్ డా.నిరంజన్ మాట్లాడుతూ డా.అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాలలోనే గొప్ప చరిత్ర కలిగిన మహానుభావుడని, యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన మరణాంతరం అంబేద్కర్‌కు భారతరత్న పురస్కారం అందజేసిందని తెలిపారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు షేక్ రియాజ్, పెరుగు శివకృష్ణ యాదవ్, అరుణ్‌కుమార్, జీవన్‌రాజు, పుల్లన్న, మహమ్మద్, న్యాయవాదులు జగదీష్, మధు, శ్రీనివాసులు, అధ్యాపకులు సునీల్, కుమారి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నంద్యాలలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్

**నంద్యాల టెక్కె, 06 డిసెంబరు, ప్రభాతవార్త:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో ఈనెల 12వ తేదిన నంద్యాలలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డా.జి.రవికృష్ణ, జి.రామసుబ్బారెడ్డిలు తెలిపారు. నంద్యాల పట్టణం రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో 12వ తేదిన జరిగే చెస్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 8వ తేదిలోగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 12 విభాగాల్లో వివిధ వయసు కేటగిరిలలో పోటీలు ఉంటాయని పోటీలో పాల్గొనే క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రాలు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. ఒక్కొక్క విభాగంలో పదవ స్థానం వరకు విజేతలుగా నిలిచిన వారికి మొత్తం 12విభాగాల్లో 120మందికి ట్రోఫీలను అందజేయడం జరుగుతుందన్నారు. నంద్యాల లయన్స్‌క్లబ్ యూత్ వింగ్ సహకారంతో ట్రోఫీలను అందజేయడం జరుగుతుందని అలాగే క్రీడాకారులకు ఎన్‌ఆర్‌జీ చెస్ అకాడమి గౌరవాధ్యక్షులు రాజేష్ భోజన వసతిని కల్పిస్తున్నారని తెలిపారు. నంద్యాల ప్రాంత చదరంగం క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాల కొరకు 9010451585 నంబరులో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## మృతికి కారకులైన అధికారులను సస్పెండ్ చేయాలి

**నందికొట్కూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** పట్టణంలోని ఉర్దు ప్రాథమిక పాఠశాల నందు ప్రహరి గోడ కూలీ అస్తామొయిన్ అనే విద్యార్థి మృతి చెందిన సంఘటనకు కారకులైన ఎం.ఇ.ఓ.లు సుబాన్, శ్రీనువాసులు, ప్రధానోపాధ్యాయురాలును వెంటనే సస్పెండ్ చేయాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసి నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా విద్యాధికారి పి.జనార్ధన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు భవనం శిథిలావస్తలో ఉన్న కూడ హెచ్.ఎం.ఎం.ఈ.ఓ.లు నిర్లక్ష్యం వహించడం వలనే చిన్నారి మృతి చెందిందని, ఇప్పటి వరకు బాధ్యులపై చర్యలు తీసుకోక పోవడం దారుణమని, ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించక పోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసి కో-కన్వీనర్ సంటిగారి దిలీప్, రామినేని రాజునాయుడు, నాగసారి సుంకన్న, రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కందనాతి మారెమ్మవ్వ విగ్రహ ప్రతిష్టాపన..

**–పూజల్లో పాల్గొన్న వైసీపీజిల్లా కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి..**

**కోసిగి, డిసెంబరు 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోసిగిలోని కడపాలెం శివార్లో నూతనంగా కందనాతి మారెమ్మవ్వ విగ్రహంను ఆ ప్రాంత భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతోప్రతిష్ఠించారు..ఈ ప్రతిష్టాపనకు జిల్లా వైసీపీ కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పూజలు నిర్వహించారు..ఎక్కడో బసవన్న కొండల్లో వెలసిన ఈ కందనాతి మారెమ్మవ్వ విగ్రహంకు పూజలు చేసేవారు లేకపోవడంతో పాటు అక్కడికి వెళ్లేందుకు సరైనదారి ఉండలేదు.. దీంతో మారెమ్మవ్వ పూనకం ద్వారా కోసిగి కడపాలెం శివార్లో వెలిసేలా ఎంపీపీ ఈరన్న, తన సమీప బంధువులతో కలిసిఈ విగ్రహాన్ని ప్రతిష్టించారు.. దీంతో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మురళీమోహన్‌రెడ్డి, ఇల్లూరి ఆదినారాయణశెట్టిలు కలసికందనాతి మారెమ్మవ్వను దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ కందనాతి మారెమ్మవ్వ కృషకటాక్షంలు కోసిగి గ్రామవాసులపై ఉండాలని, నిత్యం పచ్చని పంటలతో పిల్లపాపలతో గ్రామం కళకళలాడాలని కోరారు..ఈ కార్యక్రమంలోబుల్లినరసింహులు, నాగిరెడ్డి, నారాయణ, లక్ష్మన్న, నరసింహులు, కందుకూరు తాయన్న, మల్లయ్య, లోకారెడ్డి, నాగేంద్ర, తదితరులు పాల్గొనా న్నరు..

## నాటుసారా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**నందికొట్కూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో నాటుసారా అమ్ముతున్న షికారి రాజేష్ ను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లుగా ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమీషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహిస్తుండగా రాబడిన సమాచారం మేరకు అల్లూరులో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులు శంకర్‌నాయక్, పద్మనాభం, శివన్న, మధుప్రసాద్, సంధ్యారాణి పాల్గొన్నారు,

## జాబ్ మేళాలో 23 మంది ఎంపిక

**నందికొట్కూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 23 మంది ఉద్యోగ అర్హత సాధించినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఆర్.సునీత తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి ఆఫీస్ కో-ఆర్డినేటర్ చాంద్‌బాష, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ సి.వెంకటరమణ పాల్గొని యువతి యువకులకు ఉపాధి ఉద్యోగాలపై పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి, సీడప్, కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

## భూసమస్యల శాశ్వత పరిష్కారం- అర్డీఓ

**జూపాడుబంగ్లా, డిశంబర్ ,6 ప్రభాతవార్త :** భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి తెలిపారు. జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం గ్రామంలో శుక్రవారం తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యమ్రంలో పాల్గొన్న ఆర్డీఓ మాట్లాడుతూ చిన్న చిన్న పొరపాట్ల వల్ల చాలా మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. భూ సమస్యలు పరిష్కార దిశగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో రీ సర్వే జరిగిన ప్రాంతాల్లో వ్యక్తుల పేర్లు అలాగే లోగోలను రాళ్లపై వేయడం సరికాదని ప్రభుత్వం భావించిదన్నారు. భూమి ఒక శాశ్వత హక్కు ఆ భూమికి హక్కును కల్పించడమే తప్ప అందులో ఎవరి పేర్లు ఉండరాదని పేర్కొన్నారు. భూమి కొనుగోలు, దాన విక్రయం, భాగపరిష్కారం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డులో పేరు నమోదు చేసుకోవడాన్ని రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పట్టాదారు మరణించిన యేడల వారి వారసులు రెవెన్యూ రికార్లులో నమోదు చేసుకొనుటకు, వారసత్వపు ఆస్తిని భాగపరిష్కారం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని రెవెన్యూ రికార్డులో పేరు నమోదు చేయించుకోవడానికి అర్జీ సమర్పించుకోవచ్చాన్నారు. రెవెన్యూ రికార్డులలో పట్టాదారు పేరు తపుగా వున్న యేడల సరిచేసుకొనుటకు, పట్టా భూములు , చుక్కల భూములు నిషేదిత జాబితాలో ఉన్నచో వాటిని తొలగించుటకు దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులో స్వీకరించిన అర్జీలకు అప్పటికపుడే అర్జీదారుకు రశీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, డిప్యూటీ తహశీల్దార్లు సత్యదీప్, నాగన్న, టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, సర్పంచ్ పుట్టల కృపమ్మ, మండల సర్వేయర్ అతీఫ్, విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగప్రతిష్ట మహోత్సవం

**చాగలమర్రి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రిలో ప్రాచీన ఆలయమైన శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీసంతాన నాగేంద్రస్వామి ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గణపతి పూజ, నవగ్రహ పూజ, కలశ పూజ, అమ్మవారి పూజ, జలాది వాసం, ధాన్యదివాసం, అభిషేకం, హోమం నిర్వహించారు. 5, 6, 7 తేదిల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 7న శనివారం బ్రహ్మమూర్తం నందు విగ్రహ ప్రతిష్ట జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికి అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈదైవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈకార్యక్రమానికి ఉభయదాతలుగా బడిగంచల రఘురాం, మదనపల్లి సత్యనారాయణ, చల్లా నాగరాజు యాదవ్, మధన్‌మోహన్‌రెడ్డి, గంగుల ప్రతాప్, సుంకు రాజేష్ దంపతులు పాల్గొన్నట్లు తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో వైభవంగా పల్లకిసేవ

**బనగానపల్లె, డిసెంబర్6, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా ఉదయం నుంచే అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. అలాగే అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలకరించి వైభవంగా పల్లకిసేవ నిర్వహించడం జరిగిందని ఈవో తెలియజేశారు. ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి ముంపు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి

**కొత్తపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయిన నీటి ముంపు నిరుద్యోగులకు 98 జిఓ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని నీటి ముంపు నిరుద్యోగులు గొల్ల ప్రసాద్‌యాదవ్, నాగార్జున గౌడ్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1609 మంది నీటి ముంపు నిరుద్యోగులు ఉండగా అందులో 98 జీవో ద్వారా 965 మందికి ఇప్పటికి ఉద్యోగాలు అయాశాఖల్లో పొందియున్నారన్నారు. వారికి కూడ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈవిషయమై ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు మొరపెట్టుకున్నామన్నారు. స్పందించిన ఆయన అసెంబ్లీ సమావేశాల్లో సభ దృష్టికి తీసుకెళ్తామని నిరుద్యోగులకు హామి ఇచ్చారు.

## కొలిమిగుండ్లలో అయ్యప్పస్వామి గ్రామోత్సవం

**కొలిమిగుండ్ల, డిసెంబర్6, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం గ్రామంలోని అయ్యప్ప మాలాధారులు అయ్యప్పస్వామి చిత్రపటాన్ని గ్రామంలోని పురవీధుల గుండా గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామోత్సవంలో అయ్యప్ప భక్తులు పాటలు పాడుకుంటూ కోలాహలంగా భజనలు చేసుకుంటూ స్వామియే శరణం అయ్యప్ప అంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలాధారులు ఉలువల ప్రసాద్, శ్రీరంగ ప్రసాద్ తదితరుల అయ్యప్పమాలాధారులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

**బనగానపల్లె, డిసెంబర్6, ప్రభాతవార్త:** బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కేడం సుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68 వర్ధంతిని పురస్కరించుకుని కేడం సుబ్బరాయుడు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల, మైనార్టీల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, అణగారిన వర్గాలు సామాజికంగా, రాజీయంగా అభివృద్ధి కోసం రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలోని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించడానికి, దేశ ప్రజల హక్కులను కాపాడటానికి రాజ్యాంగంలో చట్టాలను రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పంచాయతీల నుండి పార్లమెంట్ వరకు, అటెండర్ నుండి ఐఏఎస్ అధికారి ద్వారా ఉద్యోగభద్రత కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. స్త్రీల హక్కుల కోసం తన మంత్రి పదకి రాజీనామా చేసిన మొట్టమొదటి, చిట్టచివరి వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కమిటీపై పునరాలోచన చేయాలి

**కర్నూలు మున్సిపల్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:**

ఏపీ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు కమిటీపై పునరాలోచన చేసి కర్నూలు జిల్లాకు కూడ సభ్యత్వం ఇవ్వాలని వక్ఫ్ ప్రొటెక్షన్ ఫోరమ్ కన్వీనర్ సయ్యద్ మహ్మామద్ పీర్ కోరారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం మంచి పాలన కోసం చాల కాలం తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డును ఏర్పాటు చేశాయి. రాష్ట్రంలో అత్యధిక వక్ఫ్ ఆస్తులు కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. కర్నూలు ముస్లింలు అంచనా వేసినట్లుగా కర్నూలు నుండి వక్ఫ్‌బోర్డు సభ్యుడు నియమించబడతారని భావించాం. అయితే కర్నూలు నుండి ఎలాంటి సభ్యుడు కూడ నియమించబడలేదు. ఇది కర్నూలు జిల్లాకు నిర్లక్ష్యం చేసినట్లు సూచిస్తుంది. ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు మనవి చేస్తు ఈకొత్త వక్ఫ్‌బోర్డు కమిటీపై పునరాలోచన చేసి కర్నూలు జిల్లాకు కూడ సభ్యత్వం ఇవ్వాలన్నారు.

## అటవీ సంరక్షణ అందరి బాధ్యత

**చాగలమర్రి, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** అటవీ ప్రకృతిలోని పరిరక్షణతో పాటు వన్యప్రాణుల రక్షణ కూడ ప్రతి ఒక్కరి బాధ్యత అని నంద్యాల ప్రాజెక్టు డైరెక్టరు కృష్ణమూర్తి, డిప్యూటి ప్రాజెక్టు డైరెక్టర్ అనురాగ్‌మీనా, రుద్రవరం అటవీ రేంజర్ శ్రీపతినాయుడులు తెలిపారు. శుక్రవారం డివనిపెంట సెక్షన్ పరిధిలోని పెద్దవంగలి, కెపి తాండ గ్రామాల సమీపంలో ఉన్న అటవీ ప్రాంతాలను వారు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడడం వల్ల పర్యావరణ పరిరక్షణను కాపాడినవారు అవుతారన్నారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అడవి జంతువులకు హాని కలిగించరాదని సూచించారు. అడవులను అభివృద్ధిచేయాలనే ఉద్దేశంతో కొన్ని ప్రాంతాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో డివనిపెంట సెక్షన్ ఫారెస్టర్ రామకృష్ణ, బీట్ అఫీసర్లు మదనగోపాల్, సుభాష్, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశానికి ఎంఎల్‌ఏ బుడ్డాకు ఆహ్వానం

**: ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యాకమిటి చైర్మన్ శివకుమార్**

**: నేడు మీ పిల్లల భవిష్యత్ మీ కోసం అనే కార్యక్రమం ప్రారంభం**

**ఆత్మకూరు,డిసెంబర్06, ప్రభాతవార్త:** నేడు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మీ పిల్లల భవిష్యత్ మీ కోసం అనే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి హజరవుతున్నారని విద్యా కమిటిచైర్మన్ శివకుమార్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. పట్టణంలో నూతన గృహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని గౌరవంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి హజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యా కమిటిచైర్మన్ శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు ఆదేశాల మేరకు నేడు విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్ ప్రణాళిక, క్రమ శిక్షణ, విద్యాబోధన పలు అంశాలపై కార్యక్రమాలు పెద్దఎత్తున్న కొనసాగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విజయ వంతం చేసే విదంగా విద్యార్థుల తల్లిదండ్రులు తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్‌ఎం నాగరాజు, పీఈటి దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు పట్టణంలో మాలమహానాడు ఆధ్వర్యంలో క్యాండిలైట్ సర్వీసు

**: డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళ్లులు**



**ఆత్మకూరు,డిసెంబర్06,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో మాలమహానాడు రాష్ట్ర నాయకులు మల్లే ఏలిషా, శీలం శేషు, ఉమ్మడి జిల్లాల నాయకుడు మురహరి మల్లయ్య, ఆత్మకూరు తాలుక డివిజన్ కమిటి అధ్యక్షులు పెరుమాళ చింతలయ్య, ఉపాధ్యాక్షులు సగినెల రవికుమార్, జైభీమ్ పార్టీ రాష్ట్ర నాయకులు పెరుమాల కేశవులు ఆధ్వర్యంలో క్యాండిల్స్ వెలిగించి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ ప్రపంచదేశాలకే గౌరవించే దగ్గా విదంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి దళితుల ఆశజో ్యతిగా నిలిచారని అన్నారు. ఎబిసిడి వర్గీకరణలో మాలలందరు కలసి కట్టుగా ఐక్యంగా పోరాటాలకు సిద్దం కావాలని పిలుపు నిచ్చారు. దళిత సామాజిక వర్గాలను రాజకీయంగా, ఆర్థికంగా ఉపాధి అవకాశాలు స్వశక్తిగా నిలదొక్కునే విదంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్పూర్తిని ఇచ్చారని గుర్తు చేశారు. సమాజంలో దళితులందరు సమానమైన స్వేచ్ఛా బావం కల్పించిన మహానీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని కొనియడారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయో బహిరంగ సభకు మాలలందరు కలసిమెలసి ఉండి హక్కుల కోసం సాధన కోసం ముందుకు వెళ్లాలని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి, జయంతి వేడుకలు ఎంతో గొప్పగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు కిస్టఫర్, సుధాకర్, డేవిడ్, పెరుమాళ సీనియర్ జర్నలిస్టు చంద్రశేఖర్, స్వామిదాసు, మురహరి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పూర్తితో రాజ్యాధికారం

**- మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు జీవస్ నెట్టికంటయ్య మాదిగ**

**చిప్పగిరి,డిసెంబరు 6,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడుచుకుని రాజ్యాధికారం చేపట్టాలని చిప్పగిరి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు జీవస్ నెట్టికంటయ్య మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం చిప్పగిరి ఆర్‌డిటి బిల్డింగ్ రోడ్డు పక్కన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను జీవస్ నెట్టికంటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆ మహానేతకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు జీవస్ నెట్టికంటయ్య మాదిగ మాట్లాడుతూ కులవ్యవస్థ, అంటరానితనం,అస్పృశ్యత కోట్లాది ప్రజల జీవితాలకు మానవీయ హుందాను నిరాకరించాయని ఇలాంటి వివక్షపూరిత సమాజంలో పుట్టిన ధృవతార డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు తిమ్మయ్య మాదిగ,నారాయణస్వామి మాదిగ,బసన్న గారి మనోహర్ మాదిగ,హుసేని మాదిగ,కుమారి మాదిగ,ఆర్ చిన్న మాదిగ,మల్లయ్య మాదిగ,పావన్న మాదిగతో పాటు తదితర మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రబీ పంట సాగుకు వరినారుమళ్లు సిద్ధం

**హాలహర్వి, డిశంబర్06, ప్రభాతవార్త;** మండలంలోని ఎల్ఎల్‌సీ కాలువ కింద బాపురం, చింతకుంట, పచ్చారపల్లి, గూళ్యంల తదితర గ్రామాల్లో ఎల్ఎల్‌సీ కాలువ కింద రబీలో వరి పంట సాగు చేసేందుకు రైతులు వరినారు మళ్లు సిద్దం చేసుకున్నారు. ఈ యేడాది సమృద్ధిగా వర్షాలు కురవడంతో తుంగభద్ర జలాశయానికి భారీగా నీరు వచ్చింది. ప్రస్తుతం జలాశయంలో 101 టీఎంసీల నీరు నిల్వ ఉందని డ్యాం అధికారులు తెలిపారు. ఎల్ఎల్‌సీ కాలువ కింద ఆయకట్టు భూములకు రబీ పంట సాగుకు కూడా సాగునీరు అందిస్తామని చెప్పడంతో రైతులు రెండో పంట సాగుకు సంసిద్ధమయ్యారు. ఖరీఫ్‌లో సాగుచేసిన వరి పంటలు కోతలు ప్రారంభమయ్యాయి. వరి కోతలు డిసెంబర్ చివరికల్లా పూర్తి అవుతాయి. జనవరి రెండో వారంలో రబీ వరి సాగు రైతులు ప్రారంభిస్తారు.

## చిన మహానీయుడు బిఆర్ అంబేద్కర్..!

**ఆదోని,డిసెంబరు 6,ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్ని కులాలకు సమానంగా సమానత్వాన్ని,స్వేచ్ఛని అందించి ఈ దేశానికి వేగుచుక్కగా మారిన మహనీయుడు అని జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపకులు చిక్కం జానయ్య మాదిగ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ ఇంచార్ ్జ బైచిగేరి మాదాసుల రాజబాబు మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర ్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని శ్రీనివాసభవన్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. 2029ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గంలో మాదిగ కులం వారినే ఎమ్మెల్యేగా గెలిపిస్తామన్నారు. మండల అధ్యక్షుడు కపటి గుమ్మల రాజేంద్రమాదిగ,బైచిగేరి గ్రామ నాయకులు,మాజీ ఎంపిటిసి ప్రభాకర్,మాదాసుల రాజశేఖర్,ఏసన్న, ఆనందు,హనుమంతు,టౌన్ నాయకులు కదిరితోట పాస్టర్,షేతుకుమార్ తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికై రెవెన్యూ సదస్సు

**- మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్,డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్**

**హొళగుంద,డిసెంబరు 6,ప్రభాతవార్త**

గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి విజయభాస్కర్,డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్‌లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నహ్యాట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చాలావరకు భూసమస్యలు ఉన్నాయన్నారు. కుటుంబసభ్యుల ఆస్తి,సర్వే,పాస్‌పుస్తకాలు, ఆన్‌లైన్,అడంగల్ తదితర భూసమస్యలు ఉంటే అర్జీల రూపంలో అధికారులకు అందచేస్తే వారు గ్రామానికి వచ్చి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతారన్నారు. గ్రామంలో రెవెన్యూ సదస్సులో 7అర్జీలు అందాయని అర్జీలకు రశీదులు ఇచ్చి సంబంధిత పత్రాలు పరిశీలించి పరిష్కారమార్గం చూపుతామన్నారు. అనంతరం డిటి మాట్లాడుతూ ఎలాంటి భూ సమస్యలున్నా దరఖాస్తులు ఇచ్చి పరిష్కరించుకునేందుకు ఈ గ్రామ రెవెన్యూ సదస్సులు ఎంతో ఉపయోగడపతాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి చక్రవర్తి,చిన్నహ్యాట సర్పంచ్ హేసన్,నాయకులు డిఎస్ భాష,హొళగుంద పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,విఆర్‌ఓలు,విఆర్‌ఏలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**- తహసీల్దార్ నజ్మాభాను**

**హాలహర్వి, డిశంబర్06, ప్రభాతవార్త;** గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ నజ్మాభాను అన్నారు. శుక్రవారం మండలంలోని బల్లూరు, సిద్ధాపురం, అమృతాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గ్రామాల్లో భూ సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా రైతులు భూములను ఆన్‌లైన్ కోసం, పట్టాదారు పాసు పుస్తకాలు పొందాలని సూచించారు. భూములు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆయా గ్రామాల్లో ఉన్న సచివాలయంలో గానీ మీసేవలో గానీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు గర్షణలు చేసుకోకుండా తమదృష్టికి తీసుకొస్తే సామరస్యంగా పరిష్కరిస్తామని తెలిపారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, స్టేషన్ ఆఫీసర్ రామాంజనేయులు, సర్వేయర్ భార్గవి, ఆర్ఐ మహేష్, సర్పంచ్ మారెన్న, ఎంపీటీసీ గాదిలింగప్ప, వీఆర్వోలు రాఘవేంద్రస్వామి, లింగన్న, ఈరప్ప, రమేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**తుగ్గలి,డిసెంబరు 6,ప్రభాతవార్త :** భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు దోహద పడతాయని తుగ్గలి తహశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు చక్కటి పరిష్కారం దొరకుతుందన్నారు. సర్వేలో జరిగిన లోపాలు ఉంటే రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో 238 సర్వేనంబర్‌లోని 2ఎకరాల విస్తీర్ణంలో గల భూమిని హిందూ స్మశానవాటికను రెవెన్యూ అధికారులతో సమగ్రంగా చుట్టుకొలతలు వేసి హిందూ స్మశాన వాటికను హిందువులకే శాశ్వతంగా చెందే విధంగా బౌండరీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి,ఎగ్జిక్యూ ్యటివ్ ఆఫీసర్ వీరయ్య,డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు,ప్యాపిలి రిజిస్టర్ కార్యాలయ జూ.అసిస్టెంట్ రామచంద్రప్రసాద్,మండల సర్వేయర్ సుధాకర్,విఆర్‌ఓ వెంకట్‌రాముడు,రెహమాన్,గోపాలకృష్ణ,రైతులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ వివాదాలకు పరిష్కారం..

**:-ప్రజా సమస్యలను తీర్చేందుకే రెవెన్యూ సదస్సులు..**

**:-రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కూటమి ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..**

**కందుకూరు/కామనదొడ్డి(కోసిగి), డిసెంబరు 6, ప్రభాతవార్త**



భూ వివాదాలు పరిష్కారించి సామాన్య ప్రజల సమస్యలు తీర్చేందుకు రెవెన్యూ సదస్సులు తోడ్పడతాయని, గత ప్రభుత్వంలో చేసిన రీ-సర్వేఅంతా బూటకం అని జగన్నాటకమని మంత్రాలయం కూటమి ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి అన్నారు..రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కందుకూరు, కామనదొడ్డి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిగాయి.. మండల తహశీల్దార్ నిత్యానందరాజు అధ్యక్షతనజరిగిన ఈ రెవెన్యూ సదస్సులకు మండల నోడల్ అధికారి జిల్లా సీపిఓ హిమ ప్రభాకరరాజు, నియోజకవర్గ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డిలు ముఖ్యఅతిధులు హాజరయ్యారు..ఈ సందర్భంగా కందుకూరు గ్రామ సచివాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈ రెవెన్యూ సదస్సులో రాఘవేంద్రరెడ్డిమాట్లాడుతూ ఎనో న ఎకరాల సాగు భూములు కబ్జాకు గురయ్యాయనే విషయాన్ని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులు తహశీల్దార్ కార్యాలయంచుట్టూ తిరగడం కాదు..ప్రభుత్వ యంత్రంగమే రైతుల వద్దకు వెళ్లి రెవెన్యూ సమస్యలను పరిష్కారించేలా ఈ సదస్సులను నిర్వహించడంజరిగిందని తెలిపారు..రైతులు, భూ యజమానుల భూ పత్రాలను పరిశీలించి కరెక్టుగా ఉన్నాయో లేదో చూసి ఏమైనా గ్రీవెన్స్ చేయడానికి ఈగ్రామసభ తొడ్పడుతుందన్నారు.. ఈ భూములను సమగ్రంగా పరిశీలించి అర్హులైన రైతులకు అందేలా న్యాయం చేయాలని అధికారులకు సూచించారు..రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై ఉచితంగా ఆన్‌లైన్‌లో ముటేషన్, ఇతర అర్జీలను ఆన్‌లైన్ చేసుకోవడానికి ఎలాంటి రుసుం రైతులుచెల్లించరాదని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఉపతహశీల్దార్ రుద్రగౌడ్, అటవీశాఖ అధికారిణి తేజస్వీ, సబ్ రిజిస్ట్రార్ బజారి, కూటమి నాయకులు ముత్తారెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, తోవి రామకృష్ణ, నాడిగేని తాయన్న, అయ్యన్న, చింతలగేని నర్సారెడ్డి, చింతకుంట హనుమంతు,స్థానిక నాయకులు కురువ అయ్యన్న, రామిరెడ్డి, కామనదొడ్డి నాయకులు సిద్దప్ప, ఆర్ఐలు శ్రీరాములు, తిక్కాస్వామి, విఆర్‌వోలు బసవరాజు,యేసుదాసు, రామాంజినేయులు, శ్రీనివాసులు, మారెన్న, బాలస్వామి, హనుమంతు, వీరేష్, తదితరులు పాల్గొన్నారు..

## భగవద్గీత పారాయణంతో మనసు ప్రశాంతత:

**- భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు..**

**కోసిగి, డిసెంబరు 6, ప్రభాతవార్త :** శ్రీ కృష్ణ పరమాత్ముని వాక్కుతో వెలువడిన శ్రీ మద్ భగవద్గీతను నిష్టతో పారాయణం చేస్తే మనసు ప్రశాంతంగా ఉంటుందని కౌతాళం కామవరం ఆశ్రమం చెందిన శ్రీశ్రీశ్రీ సోత్రియా బ్రహ్మనిష్ట అవ్యక్తనంద సరస్వతి స్వామిజీ అన్నారు.. గీతా జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక గీతామందిరంలో చిన్న పిల్లలకు భగవద్గీత శ్లోకాలపై కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు కృష్ణమూర్తి, శ్యాంకుమార్‌దొర,ఆలయ ధర్మకర్త దివంగత చిదానందప్ప తనయుడు ఎరిగేరి శ్రీనివాసులు తదితరుల అధ్యక్షతన జరిగిన ఈ భగవద్గీత పోటీల సందర్భంగామందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామిజీలు ప్రసంగిస్తూ సమస్త వైదిక గ్రంథల సారమైన భగవద్గీత ప్రతి వారికి వేద విజ్ఞానాన్ని అందిస్తుందని అభివర్ణించారు. ముందుగా శ్రీ కృష్ణ భగవాన్ గీతా చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. అలాగే శ్రీ కృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు చేసారు. భగవద్గీత దేవాది దేవునిచే పలుక బడినందున ఇతర వైదిక గ్రంథములు మానవుడు పఠింపనవసరం లేదన్నారు. ప్రతి వ్యకి శ్రద్దతో క్రమముగా భగవద్గీతను శ్రవణం చేసి, పఠించాలన్నారు. ఈ గీతా జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన భగవద్గీతా కంఠస్థ పోటీలలో పాల్గొన్న చిన్నారులు వల్లించిన శ్లోకాలు పలువురి అబ్బురపరిచాయి.. 4సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులు తమ నోటినుండి కఠినమైన భగవద్గీతా శ్లోకాలు పఠించడం విశేషం. ఈ పోటీలలో 230 మంది బాల బాలికలు పాల్గొని సంస్కృత శ్లోకాలను వల్లించారు. ఈ కార్యక్రమంలో మౌంట్ కార్మెల్ హైస్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ జాన్సన్, రాయల్ స్కూల్ హెచ్.ఎం.బాలాజి, స్వామి వివేకానంద పబ్లిక్‌స్కూల్ హెచ్.ఎం.రాజశేఖర్, కొల్లి రామకృష్ణ, కొల్లి పార్థసారధి, బంగారు వెంకోబ, బందారిరంగస్వామి, డాక్టర్ గోపాల్, కొల్లి సత్తెన్న, సాయి కుమార్, పవన్‌కుమార్, గోవర్ధన్, మధు, కృష్ణ, తనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్‌లో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ 68వ వర్ధంతి

**పగిద్యాల డిశంబరు 6,ప్రభాతవార్త :** పగిద్యాల మండలం నెహ్రూనగర్ ఆంజనేయ దేవాలయం సమీపంలో ఉన్న ఎస్సీకాలనీలో పెద్దలు ఎస్సీకాలనీ వాసుల ఆధ్వర్యంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లుఅర్పించారు. ఈ సందర్భంగా శరబంద మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాల్యంలో అడుగడుగున వివక్షతకుగురైనా వాటిని లెక్కచేయకుండా ఎంతో కష్టపడి విదేశాలలో ఉన్నత విద ్యను అభ ్యషించారన్నారు. న్యాయకోవిదుడు, రాజనీతజ్ఞుడు వివక్షతకు అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరుచేసి రూపుమాపడం కోసం అవిరళకృషిచేశారన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణంలో బాగంగా సమాజంలో ఉన్న అందరికి సమానమైన హక్కులను రాజ్యాంగంలో పొందపరిచిన మహామేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను శరబంద కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృపరాజు, ఉదయకిరణ్, పుష్పరాజు, సత్యరాజు, మాణిక్యరాజు, తిక్కస్వామి, చిన్నరాజు, బండారు శ్రీనివాసులు, ఎస్సీకాలనీ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## భూసమస్యలను పరిష్కరించేందుకే రెవెన్యూసదస్సులు

**- తహశీల్దార్ శివరాముడు**

**పగిద్యాల, డిశంబరు 6,ప్రభాతవార్త :**



భూమికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామనీ తహశీల్దార్ శివరాముడు అన్నారు. పగిద్యాలలో శుక్రవారం రెవెన్యూసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శివరాముడు మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన భూమి రిసర్వేలో భూమి ఎక్కువ తక్కువ వుందనీ రైతులు తమ దృష్టికితెస్తున్నారన్నారు. కావున సర్వేచేసి రైతులకు సంబంధించిన సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.అన్నదమ్ముల పొలాల బాగపరిష్కారాలకు సంబంధించి రిజిస్ట్రర్‌చేయించుకోవాలన్నారు. ఈనెల 6వతేదీ నుండి జనవరి 8వతేదీవరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందనీ కావున రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ తహశీల్దార్ శివరాముడు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పరమేశ్వరి, డిప్యూటీ తహశీల్దార్ మదు, ఆర్ఐ రంగారెడ్డి, సర్వేర్ జ్ఞానప్రకాష్, విఆర్‌ఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

**పత్తికొండ,డిసెంబరు 6,ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మాలమహానాడు డివిజన్ అధ్యక్షుడు రమణ,బిసి సంఘం నాయకులు శ్రీనివాసులు,సుధాకర్,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఆర్ గురుదాస్,సిపిఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్,దళిత సమైక్య పత్తికొండ ఎంపిపి నారాయణదాస్,వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు,థామస్, జయన్న,శీనులు అన్నారు. శుక్రవారం మాలమహానాడు,దళిత హక్కుల పోరాట సమితి,బిసి సంక్షేమ,దళిత సమైక్య,సిపిఐ, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులవివక్ష, అంటరానితనం నిర్మూలన,స్వేచ్ఛ, సమానత్వం,విద్య,ఉపాధి రంగాలలో వెనుకబడిన దళిత బిడ్డల సమానత్వం కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని అనా న్నరు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్రకుమార్ ,పెద్దవీరన్న,డిహెచ్‌పిఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,మహేష్,ప్రసాద్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులతో ముచ్చట కార్యక్రమానికి శ్రీకారం

**పత్తికొండ,డిసెంబరు 6,ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బడివైపు ఒక అడుగు..తల్లిదండ్రులతో ముచ్చట..కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేష్ నాయక్,మధులు అన్నారు. శుక్రవారం మండల అభివృద్ధి అధికారి స్వర్ణలతకు ఆహ్వాన పత్రిక అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గ్రామాలలో ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రుల సమావేశానికి హాజరు కావాలని కోరారు. అలాగే ఈ సమావేశానికి తల్లిదండ్రులు కూడా తప్పక హాజరు కావాలన్నారు.

## ఘనంగా డా.బిఆర్ అంబేద్కర్ 68వ వర్థంతి వేడుకలు

**కర్నూలు విద్య, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** నగరంలోని డా.అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 68వ వర్థంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి యూనివర్శిటి ఇంచార్జీ, వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ పిఎస్ షా వలి ఖాన్, రిజిష్టర్ ప్రొఫెసర్ వి లోకనాథలు పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి బాబా సాహేబ్ చేసిన కృషిని మరువకుండా ప్రతి ఏడాది డిసెంబర్ 6న ఆయన వర్థంతి సందర ్భంగా ఆయన సాధించిన విజయాలను స్మరించుకుంటున్నామన్నారు. అందరికి సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమాన న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డా.బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజ నిర్మాణంలో బాబా సాహేబ్‌ను ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జి"గా గుర్తించాయన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ డా.మహబూబ్ బాషా, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.పాల్ కృపాకర్, డా.బి వెంకటప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాకు విశేష స్పందన

**ఆలూరు,డిసెంబరు 6,ప్రభాతవార్త :** నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిరుద్యోగ యువతీ,యువకుల కొరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలూరు నందు జాబ్‌మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్‌మేళా నందు నవ భారత్ ఫర్టిలైజర్స్,అరమ్ రాజా గ్రూప్స్ ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 48మంది నిరుద్యోగ యువతీ,యువకులు పాల్గొన్నారు. వీరిలో 23మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలూరు ప్రిన్సిపల్ వి రమాదేవి,జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఎల్ ఆనంద్‌రాజ్ కుమార్,స్కిల్ హబ్ కోఆర్డినేటర్ వీరేష్,ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ సాయితేజ,కృష్ణ,ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది,నైపుణ్యాభివృద్ధి,శిక్షణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట నమోదు త్వరగా పూర్తిచేయాలి

**-ఏవో పవన్ కుమార్**

**వెలుగోడు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** సాగుచేసిన పంటల వివరాలు, ఈ పంట నమోదు త్వరగా పూర్తిచేయాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సిబ్బందిని అదేశించారు. శుక్రవారం వెలుగోడు రైతు సేవా కేంద్రంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ రబీ పంట భీమా కొరకు రైతులు ప్రిమియం చెల్లించి పంట భీమా సదుపాయం పొందాలని రైతులను కోరారు. పంట నమోదు మరియు పంట భీమా యొక్క విశిష్టత ఉపయోగాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ సుధారాణి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ, నాగవేణి పాల్గొన్నారు.

## డా.బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

**కర్నూలు అర్బన్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కర్నూలు వ్యవసాయ మార్కెట్ నందు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆర్ జయలక్ష్మీ మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడుచూ ప్రతిఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని నడవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.

## సమ సమాజ అభివృద్ధి కోసం పాటుపడిన మహోన్నతుడు డా.బిఆర్ అంబేద్కర్

**వెలుగోడు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** సమ సమాజ అభివృద్ధి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి డా.బిఆర్ అంబేద్కర్ అని వెలుగోడు సర ్పంచ్ జైపాల్ పేర్కొన్నారు. శుక్రవారం డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన వెలుగోడు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్, ఎస్సీ నాయకుడు రాయప్పలు బిఆర్ అంబేద్కర్‌కు నివాళ్లు అర్పించారు ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరి హక్కులను కాపాడటానికి రాజ్యాంగంలో చట్టాలను అమలు చేసిన మహనీయుడు డా.బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈకార్య క్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, సచివాలయం-1 సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించిన డా.బిఆర్ అంబేద్కర్

**ఆళ్లగడ్డ, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ భారతీయులకు కుల మతాలకతీతంగా స్వేచ్ఛాగా జీవించే హక్కు కల్పించిన ధన్యజీవి అని జనసేన పార్టీ ఆళ్లగడ్డ తాలూక ఇంచార్జీ ఇరిగేల రాంపుల్లారెడ్డి, తాలూక అధికార ప్రతినిధి ఇరిగేల సూర్యనారాయణరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం తమ కార్యాలయంలో డా.బిఆర్ అంబేద ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞశాలి అని అనేక డిగ్రీలు పొంది విదేశాల్లో సైతం జ్ఞానవంతుడిగా పేర ప్రఖ్యాతులు పొందిన ఆదర్శనీయుడు అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి అన్నివర్గాల ప్రజలకు సమన్యాయంగా జీవించే హక్కు కల్పించి ఓటు హక్కుద్వారా ప్రజా ప్రభుత్వాలు ఏర్పాటు అయ్యేవిధంగా కృషిచేసిన అంబేద ్కర్ చిరస్మరణీయుడన్నారు. ఈకార్యక్రమంలో తాలూక జనసేనపార్టీ ఎస్సీ సెల్ నాయకులు దాలు రత్నమయ్య, టౌన్ ఇంచార్జీ ఎంఎస్ మహబూబ్ వుశేన్, రంగస్వామి, సజ్జల నాగేంద్ర, మిద్దె రామపుల్లయ్య, తిమ్మరాజు యాదవ్, అక్కల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ పితామహునికి నివాళి

**కర్నూలు విద్య, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** అఖిల భారత తపాలా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ పితామహుడు, భారత రత్న డా.బిఆర్ అంబేద ్కర్ వర ్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో డా.బిఆర్ అంబేద్కర్ పాత్ర ఎంతో కీలకమైందన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడుచు ప్రతి ఒక్కరు ఆయనను స్పూర్తిగా తీసుకొని అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు నాయక్, డివిజన్ కార్యదర్శి లక్ష్మీ నాయక్, హెడ్‌పోస్టాఫీసు సిబ్బంది మాతన్న, చైతన్య, నాగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడ మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల సమావేశానికి అన్నిఏర్పాట్లు చేపట్టాం

**- హెచ్ఎం మధుసూధనరావు**

**పగిద్యాల, డిశంబరు 6,ప్రభాతరవాత్త :** మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల సమావేశానికి ప్రణాళికాబద్దంగా ఏర్పాట్లు పూర్తిచేశామనీ పగిద్యాల జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మదుసూధనరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డిశంబరు 7వతేదీన రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల సమావేశము నిర్వహించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. విద్యార్థుల అభివృద్ధి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల బాధ్యత పాఠశాల వసతులు మొదలగు అంశాలపైన ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు దాతలు మొదలగువారు హజరై వారి అభిప్రాయలు విద్యార్థుల ప్రగతి గురించి సూచించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం నిర్వహాణకు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మధ్యాహ్నం భోజన వసతితోపాటు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ కావున అందరు పాల్గొని మెగా పేరెంట్స్ ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు కోరారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు

**- ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు**

**ఆదోనిలీగల్, డిశంబర్06, ప్రభాతవార్త;** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ యావత్ భారతావానికి ఆదర్శప్రాయుడని ఎల్ఐసీ ఆదోని బ్రాంచి మేనేజర్ మణెప్ప అన్నారు. శుక్రవారం భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకల సందర్భంగా స్థానిక ఎల్ఐసీ కార్యాలయంలో డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ కార్యాలయ సిబ్బంది, డీవోలు, ఎల్ఐసీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

**- బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో....** ఆదోని డివిజన్ బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు ఆధ్వర్యంలో బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఒక న్యాయవాధిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా పేరుగాంచాడన్నారు. ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, గౌరవాధ్యక్షులు సాయిబాబా, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**- ఎస్సీ కాంప్లెక్స్ ప్రాంగణంలో.....** ఆదోనిలోని వైజీఆర్ సర్కిల్‌లో ఎస్సీ కాంప్లెక్స్ ప్రాంగణంలో లబ్ధిదారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు డా.బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ లబ్ధిదారులు శ్రీనివాసులు, రఘులతోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు గిడ్డయ్య, మణికంఠ, దత్తు, మనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

**ఆలూరు,డిసెంబరు 6,ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆలూరు పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ వీరేష్,ఎంపిపి,వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

